# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

మంగళవారం 14, అక్టోబర్ 2025




## ఈస్గాం శివాలయంలో సహస్ర దీప సేవాలంకరణ

కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలం ఈస్గాం గ్రామంలో కొలువై శివ మల్లన్న స్వామి దేవాలయంలో అర్థ నక్షత్రము సందర్భంగా స్వామివారికి సహస్రదీప సేవ అలంకరణ కార్యక్రమాన్ని అర్చకులచే నిర్వ హించారు. ఈ సందర్భంగా సాయంత్రము 5.30 గంటల నుండి దేవాలయం నందు సహస్ర దీప సేవాలంకరణ చేశారు. అనంతరం మల్లన్న స్వామి వారికి హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు కార్యనిర్వాణాధికారి, వేణుగోపాల్ గుప్తా, దేవాలయ ఉత్సవ కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### * ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



ఆసిఫాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త

నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాలతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, ప్రధానమంత్రి జన్ మన్ పథకంలో ఇండ్ల మంజూరు పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులతో మాట్లాడి పనులు ప్రారంభించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తి చేసిన వారి ఖాతాలలో నిధులు విడతల వారీగా జమ చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందిస్తుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. స్లాబ్ స్థాయి వరకు పూర్తయిన ఇండ్లను ప్రారంభించడానికి సిద్ధం చేయాలని, మండల కేంద్రాలలో ఆదర్శ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద 2167 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, ఇండ్లను డిసెంబర్ మాసంతంలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీలలో ఇండ్ల నిర్మాణం పనులను మరింత వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం మండలాల వారీగా పనుల పురోగతిపై మిగతా 2లో..



### దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో

## హోమియోపతి వైద్యం ఉత్తమం

### ● మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త

దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హోమియోపతి వైద్యం మెరుగైనదని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ ఆయుష్ పథకం క్రింద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హోమియోపతి వైద్య శిబిరంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికా డాక్టర్ అనిత, వైద్య శిబిరం ఇంచార్జ్ డాక్టర్ స్పందనలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ వైద్య విధానం ఎన్నో దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, దీర్ఘకాలిక మిగతా 2లో..

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

### ★ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్

ఆసిఫాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త

పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో సమస్యలను విని వాటిని చట్ట ప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు మిగతా 2లో..





## పేకాట స్థావరంపై ట్రాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

### ✦ 17,670 నగదు స్వాధీనం ✦ 11 మందిపై కేసు నమోదు

సిర్పూర్ (టి), అక్టోబర్ 13, ప్రభాతవార్త

సిర్పూర్ (టి) మండలంలోని లోనవెల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం రాత్రి టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించి రూ. 17,670 నగదు స్వాధీనం చేసుకొని 11 మందిపై కేసు నమోదు చేసినట్లు టాస్కోర్స్ ఎస్సై కందూరి రాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం.. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆక్రమ కార్యకలాపాలపై దృష్టి సారించామని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ మాట్లాడుతూ గంజాయి మిగతా 2లో..

## మందమర్రి కేకే ఓసీపీని సందర్శించిన డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు

మందమర్రి, అక్టోబర్ 13, ప్రభాతవార్త

మందమర్రి కేకే ఓసీపీని సోమవారం రోజున కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్), మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణతో కలిసి కేకే ఓసీపీని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు స్థితిగతులపై అధికారుల నుండి వివరాలు తెలుసుకొని, అనంతరం పీవోబీ ప్లాంట్, వ్యూ పాయింట్‌ను సందర్శించి మైనింగ్ కార్యకలాపాలను పరిశీలించారు. తరువాత కేకే ఓసీపీకి చెందిన కన్వేయర్ ఆపరేటర్ దొమ్మటి రవీందర్ కుమారుడు దొమ్మటి ప్రవీణ్ కుమార్ ఎక్సైజ్ శాఖలో అసిస్టెంట్ ఎక్సైజ్ మిగతా 2లో..



## దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో
# హోమియోపతి వైద్యం ఉత్తమం

(మొదటిపేజీ తరువాయి)

వ్యాధులను నియంత్రణలో హోమియోపతి మెరుగైన వైద్య విధానం అని తెలిపారు. ఆయుర్వేదం, యునాని, అల్లోపతి లాంటి అనేక ప్రత్యామ్నాయ వైద్య విధానాల ద్వారా వ్యాధులను నియంత్రించవచ్చని, మధుమేహం, రక్తపోటు, ఇతర దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హోమియోపతి మెరుగైన ఫలితాలను ఇస్తుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా జాతీయ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. హోమియోపతి వైద్యం తక్కువ ఖర్చుతో కూడుకుందని, మందుల వినియోగం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని తెలిపారు. మీడియా ద్వారా ప్రజలందరికీ అవగాహన కల్పించి శిబిరాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి కేకే ఓసీపీని సందర్శించిన డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు

(మొదటిపేజీ తరువాయి)

సూపరింటెండెంట్ (గ్రూప్-1) పోస్టుకు ఎంపికైన సందర్భంగా డైరెక్టర్ ఆయనను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి, పట్టుదలతో ఏదైనా సాధ్యమని, ఈ విజయాన్ని అందరూ ఉద్యోగులు, కార్మికులు ప్రేరణగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. మల్లయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్. వెంకట వంశీధర్, మేనేజర్ కె. రామరాజు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై ట్రాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

(మొదటిపేజీ తరువాయి)

అక్రమ రవాణా సమాజంలో చెడు ప్రవాహం చూపుతాయని ఇలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలు ఎక్కడైనా జరుగుతున్నట్టు తెలిసిన పక్షంలో వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్‌స్టేషన్‌కి సమాచారం అందించాలని ఎస్పీ తెలిపారు. ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ ఎస్సై కందూరి రాజు, హెడ్ కానిస్టేబుల్ మహమూద్, విజయ్, రమేష్, శేఖర్ పాల్గొన్నారు

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

(మొదటిపేజీ తరువాయి)

నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకుంటూ, వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటి తక్షణ పరిష్కారం కోసం సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్‌లతో ఫోన్‌లో మాట్లాడి సమస్య స్థితిని తెలుసుకున్నారు.

## అటవీ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పెంచికల్‌పేట్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

పెంచికల్ పేట్ మండల అటవీ పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెంచికల్ పేట్ ఫారెస్ట్ అధికారులు తెలిపారు. సోమవారం బొంబాయిగూడ గ్రామములో ఫారెస్ట్ అధికారులు రైతులకు, ప్రజలకు అవగహన కల్పిస్తూ కాగజ్ నగర్ అటవీ ప్రాంతంలో నుండి దహెగాం అటవీ ప్రాంతంలోకి పెద్దపులి ప్రవేశించినట్లు కదలికలు గుర్తించడం జరిగిందని కావున అటవీ పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పలు గ్రామాల్లో డప్పు చాటింపు వేయించారు. ఈ కార్యక్రమములో బీట్ అధికారి స్వర్ణలత వాచర్స్ పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి.డి. వేణుగోపాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనప కలెక్టర్ డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కెరమెరి మండలం గోయగాం గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీ మహిళలు తమ గ్రామము ఏజెన్సీ పరిధిలో ఉన్నందున గిరిజనేతర గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇప్పించాలని, దహెగాం మండలం బిబ్రా గ్రామానికి చెందిన మేడి తిరుపతి గౌడ్ తాను గతంలో కొనుగోలు చేసిన భూమిని తన పేరిట పట్టా మంజూరు చేయాలని, రెబ్బెన మండలం దేవులవాడ గ్రామస్తులు తమ గ్రామం నుండి వెళుతున్న జాతీయ రహదారిపై యు టర్న్ అవకాశం కల్పించాలని, రెబ్బెన మండలం పుంజుమెర గ్రామానికి చెందిన రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు దారి సౌకర్యం కల్పించాలని, సిర్పూర్ టి మండలం లోనవెల్లి గ్రామానికి చెందిన దేవాగడె మయూరి తాను పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసానని, దివ్యాంగురాలు అయిన తనకు ఉపాధి కల్పించాలని, జైనూర్ మండలం రాసిమెట్ట పంచాయతీ పరిధిలోని సుంగాపూర్ గ్రామానికి చెందిన షెడ్యూల్డ్ తెగల కొలాం వాసులు తమ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోవాలని, లింగాపూర్ మండలం పిక్లాతండాకు చెందిన రాథోడ్ రవీందర్ తాను తన పొలంలో సాగు చేస్తున్న పంటలను అడవి పందులు ధ్వంసం చేసినందున నష్టపరిహారం ఇప్పించాలని, తిర్యాణి మండలం నాయకపు కూడా గ్రామానికి చెందిన మార్నేని లక్ష్మి తన పట్టా భూమిలో ఇతరులు అక్రమంగా ఫెన్సింగ్ వేస్తున్నందున తగు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరుతూ పలువురు దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకుల నియమకానికి దరఖాస్తుల ఆహ్వానం

**మంచిర్యాల, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

గురుకుల డిగ్రీ కళాశాల (మంచిర్యాల)లో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్‌సిఓ సేరు శ్రీధర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. పురుషోత్తం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, ఇంగ్లీష్, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, హిస్టరీ, జూలాజి ఖాళీగా ఉన్నాయని సంబంధిత సబ్జెక్టులో పీజులో 55 శాతం మార్కులు కలిగి ఉన్నవారు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 17వ తేదీన మంచిర్యాల జిల్లాలో పురుషుల డిగ్రీ కళాశాలలో జరిగే డెమోకు హాజరుకావాలని కోరారు. అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు ఒరిజినల్, జిరాక్స్ ధ్రువపత్రాలతో హాజరు కాగలరు. ఇతర వివరాల కోసం 9603705803, 8977568214 సంప్రదించాలని కోరారు.

**ఆసిఫాబాద్, అక్టోబర్13, ప్రభాతవార్త**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆసిఫాబాద్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను అతిథి ఆధ్యాపకుల నియామకం కోసం దరఖాస్తులు అహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. కనకయ్య సోమవారం ఒక ప్రకటన తెలిపారు. గణితశాస్త్రం 1 ఖాళీ ఉందని అభ్యర్థులు ఎస్సీ, ఎస్టీ 50 శాతం, ఇతరులు 55 శాతం మార్కులు జీపీలో కలిగి ఉండాలని పిహెచ్‌డి, నెట్, సెట్ ఉన్నా అభ్యర్థులు ప్రధాన్యత ఉంటుందని, ఈ నెల 16న సాయంత్రం 4 గంట వరకు కళాశాలలో ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.



## తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**బెల్లంపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

హైదరాబాద్ కోఠి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాలులో ఆదివారం రోజున టిసిఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ నేతృత్వంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు మంచిర్యాల జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పైడిమల్ల నర్సింగ్ తెలిపారు. నూతన టిసిఏ రాష్ట్ర అధ్యక్షులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు బి.బి. పాటిల్, ప్రధాన కార్యదర్శిగా ధరం గురువారెడ్డి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ ప్రేమ్ చందర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నుండి తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్, కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి మడే రాజేష్, కో ఆర్డినేటర్ జాడి శేఖర్, కోచ్ అల్లం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఉద్యోగ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలి

**బెల్లంపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

సింగరేణి ఉద్యోగ క్రీడాకారులు తమకు దొరికే కొద్ది పాటి సమయాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడా స్ఫూర్తిని చాటాలని బెల్లంపల్లి ఏరియా ఫైనాన్స్ మేనేజర్ మామిడి రవికుమార్ అన్నారు. (డబ్ల్యూ పిఎస్ అండ్ జిఏ) 92వ వార్షిక క్రీడా పోటీల్లో భాగంగా సోమవారం గోలేటిలోని సింగరేణి స్కూల్ మైదానంలో నియర్ బై వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి, మందమర్రి ఏరియాల ఉద్యోగ క్రీడాకారులు ప్రతి దినం నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ సమిష్టిగా పోటీల్లో పాల్గొని కోల్ ఇండియా స్థాయిలో రాణించాలని అన్నారు. గతంలో పతకాలు సాధించిన సీనియర్ క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, (డబ్ల్యూ పిఎస్ అండ్ జిఏ) గౌరవ కార్యదర్శి డి. ప్రశాంత్, స్పోర్ట్స్ సూపర్వైసర్ అశోక్, స్పోర్ట్స్ కోఅర్డినేటర్ అన్వేష్, జనరల్ క్యాప్టెన్ కిరణ్, వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 15 న గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమం

**ఆసిఫాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమాన్ని ఈ నెల 15న జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు జిల్లా పశువైద్య, పశుసంవర్ధకు అధికారి సురేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఏడాది రెండు సార్లు జరిగే గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. బుధవారం ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని 15 మండలాలలో నెల రోజుల పాటు కొనసాగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి గ్రామంలో ఆవులకు, ఎద్దులకు, గేదెలకు, దున్నపోతులు వాటి దుడలకు వ్యాక్సిన్ (టీకాలు) వేస్తారన్నారు. ప్రతీ గ్రామాల్లోని పశువైద్య సిబ్బంది పశు వైద్య శిబిరం నిర్వహించి టీకాల కార్యక్రమము నిర్వహిస్తారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పశుపోషకులు వారి పశువులను టీకాల కార్యక్రమం రోజున ఇంటి వద్దనే కట్టి ఉంచాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**- ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి పలు శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ మహిళా శక్తి భవనం నిర్మాణాన్ని డిసెంబర్ మాసంతంలోగా పూర్తి చేయాలని సూచించారు. రోడ్లు భవనాలు శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని, సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ అధికారుల సమన్వయంతో పనులు పూర్తి చేయాలని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలను వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. రహదారులు, కల్వర్టుల మరమ్మతులకు నివేదిక అందించాలని, జిల్లాలో అభివృద్ధి పనులలో స్థల సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత తహసిల్దారుల సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. వర్షాకాలం ముగిసినందున పనులను కొనసాగించాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతరలో మంజూరైన వంటశాల, బాలికల మూత్రశాలల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తరావు, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విద్యాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోండి

**- విద్యుత్ శాఖ ఏడీఈ రాజశేఖర్**

**బెల్లంపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట మండలాల విద్యుత్ వినియోగదారులకు ఏమైనా సమస్యలు ఉంటే 14వ తేదీ (మంగళవారం) రోజున పరిష్కరించుకోవచ్చని విద్యుత్ శాఖ ఏడీఈ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడు మండలాలకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్నా పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి పరిష్కార వేదిక స్థానిక బెల్లంపల్లి రూరల్ సెక్షన్ ( కాల్టెక్స్ )వద్ద ఉంటుందని, దీనికి చైర్ పర్సన్ ఎరుకుల నారాయణ హాజరవుతారని, ఆయన సమక్షంలో పరిష్కారం చేయనున్నట్లు ఏడీఈ వివరించారు. ఇట్టి అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇట్టి వేదిక మంగళవారం రోజున ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు.



## మెడికల్ కాలేజ్ సిఎస్ఆర్ఓను సన్మానించిన నేతలు

**దిలావర్పూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

సిఎస్ఆర్ఎంగా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సిహెచ్ రవికుమార్‌ను దిలావర్పూర్ కాంగ్రెస్ నేతలు సోమవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల మెడికల్ కాలేజ్ సిఎస్ఆర్ఓగా పదవి బాధ్యతలు చేపట్టడంతో ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, కాల్వ ఆలయ చైర్మన్ అంగూర్ మహేందర్, ఏఎంసి డైరెక్టర్ నిమ్మ సాయన్న, మాజీ జెడ్పిటిసి ఓసా రాజేశ్వర్, మాజీ కోఆప్షన్ మెంబర్ సిరాజ్, సృజన్, తదితరులు ఉన్నారు.



## పోలీసుల ఆధ్వర్యంలో నాకా బంది

**రెబ్బెన, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

రెబ్బెన మండల కేంద్రంలో పోలీసులు నాకాబంది నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం రెబ్బెన ఎస్సై వెంకటకృష్ణ, సిబ్బంది మండల కేంద్రంలో నాకా బంది నిర్వహించి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు తన వద్ద వాహనానికి సంబంధించి సరైన ధ్రువపత్రాలు, లైసెన్సు, ఆర్సీ, ఇన్సూరెన్స్, రోడ్ టాక్స్, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. అనంతరం సరైన ధృవపత్రాలు, రోడ్డు నిబంధనలు పాటించని వాహనదారులకు ఫలాన్లు విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## గాంధీనగర్ కాలనీలో బోధకాలు వ్యాధిపై సర్వే

**జన్నారం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో వైద్యాధికారులు బోధకాలు వ్యాధిపై సర్వే నిర్వహించారు. బోదకాలు వ్యాధి నియంత్రణే లక్ష్యంగా ట్రాన్స్మిషన్ అసెస్మెంట్ సర్వే (టాస్)లో భాగంగా సోమవారంరోజున జన్నారం ప్రాథమిక ఆ రోగ్యం కేంద్రం పరిధిలోని గాంధీనగర్ కాలనిలో వైద్యాధికారులు రాండమ్ సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులను పరీక్షించి బోధకాలు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉమా శ్రీ మాట్లాడుతూ బోధకాలు వ్యాధి నియంత్రణలో భాగంగా మండలంలో సర్వే నిర్వహిస్తున్నామని 13, 14 తేదీన గాంధీనగర్ కాలనీలో అదేవిధంగా 15, 16 తేదీలలో రోటీగూడ 17, 18 తేదీలలో మురిమడుగు 21, 22 తేదీలలో కవ్వాల్ గ్రామంలో బోదకాలు వ్యాధిపై సర్వే నిర్వహించడం జరుగుతుందని, ఆయా గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. గాంధీనగర్‌లో జరిగిన సర్వేలో డాక్టర్ లక్ష్మి, రాంబాబు, హెల్త్ సూపర్వైజర్లు కొల్లూరి కమలాకర్, పోచయ్య, ఏఎన్ఎం సుభద్ర, ల్యాబ్ టెక్నీషియన్ సత్యం, ఆశాలు మాధవి, వజ్ర మాల తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వైద్యాధికారి పుట్టినరోజు వేడుకలు

**బోథ్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ నవీన్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాతో సన్మానించి వైద్య వృత్తి పట్ల డాక్టర్ నవీన్ రెడ్డి చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, రైతు సంఘం మండల అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ప్రశాంత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు ప్రారంభం

**సారంగాపూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని కొట్ల (బీ) గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణపనులు చేపట్టడం జరిగింది. గత కొద్దిసంవత్సరాలనుండి విడిసి భవనంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భవనం లేకపోవడం ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం అని గ్రామ ప్రజలు, నాయకులు తెలపడంతో ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భవనము ఏర్పాటుకు హామీ ఇచ్చి, కొద్ది రోజులలో 20 లక్షల రూపాయలు మంజూరు చేసి, భూమి పూజ చేయడం జరిగింది. నేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులు ప్రారంభి వడం జరిగింది. ఈ నిర్మాణ కార్యక్రమ పనులు మధు, రవీందర్ రెడ్డి చేపట్టడం జరుగుతుంది.

## భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సంబంధిత సమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కారం పరిష్కరించడం పై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి సంబంధించిన భూ సమస్యను అతి తక్కువ సమయంలో పరిష్కరించినందుకు గాను సంబంధిత గ్రామస్తులు సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి మొక్కను అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యల సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులు, మొఖా, సర్వే నెంబర్లు ఇతర పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, ఇందు కొరకు రాజస్వ మండల అధికారి, తహసిల్దార్, ఆర్ఐలతో బృందాన్ని ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మిస్సింగ్ సర్వే నెంబర్, ప్రాంతాల మార్పు, ప్రభుత్వ భూములు, సాదాబైనమా, అటవీ భూములు, హద్దుల నిర్ధారణ, ఇతర భూములకు సంబంధించి భూ భారతి కార్యక్రమంలో పొందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. భూ వివాదాలపై న్యాయస్థానం కంటే ముందు తమను సంప్రదిస్తే సమగ్ర విచారణ జరిపి అసలైన పట్టదారులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని, న్యాయస్థానాలలో కొనసాగుతున్న భూ వివాదాలకు సంబంధించిన కేసులపై ఎలాంటి చర్యలు తీసుకోబడవని తెలిపారు. జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన 457 ఎకరాలకు సంబంధించిన 170 కుటుంబాలు దాదాపు 100 సంవత్సరాలుగా భూ సమస్యలతో బాధపడుతున్నారని, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నస్పూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

వివిధ సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు చేస్తున్న దరఖాస్తులపై సంబంధిత శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం గద్దరాగడి గ్రామానికి చెందిన కట్కూరి దేవేందర్ రెడ్డి తాము గతంలో 6 మంది కలిసి భూములు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నామని, రెవెన్యూ శాఖ జారీ చేసిన పట్టాలో విస్తీర్ణం వివరాలు తప్పుగా నమోదు చేయడం జరిగిందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రామకృష్ణాపూర్ ప్రాంతానికి చెందిన మారుపెల్లి పోచమ్మ తన భర్త మరణించినందున వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. భీమారం మండలం పోతనపల్లి, ఆర్ ఆర్ కాలనీవాసులు తమ భూములు గొల్లవాగు ప్రాజెక్టులో ముంపుకు గురయ్యాయని, ఈ క్రమంలో తమ గ్రామానికి కేటాయించిన ప్రయోజనాల వివరాలు అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం 11వ వార్డుకు చెందిన కల్వల ప్రేమలత ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తమ పేర్లు వచ్చినప్పటికీ, కొందరు కక్షపూరితంగా ఇండ్ల పట్టా రాకుండా అడ్డుకుంటున్నారని, తనకు ఇందిరమ్మ ఇండ్ల పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన మంద అనిత మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలోని వెంకటేశ్వర, తిరుమల టౌన్‌షిప్ కాలనీవాసులు తమ కాలనీలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం చాకేపల్లి గ్రామానికి చెందిన సోదర అంకమ్మ తనకు తనకు అంగన్వాడి కేంద్రంలో ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం రాజారాం గ్రామానికి చెందిన సూదు బాపు తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేస్తారు. ప్రజావాణి కార్యక్రమంలో 43 దరఖాస్తులు అందాయని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**సిపిఆర్ అవగాహన కార్యక్రమం**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ



అధికారి డా. అనిత, వైద్యాధికారులతో కలిసి పాల్గొన్నారు. సి పి ఆర్ ప్రాముఖ్యత, సిపిఆర్ చేయడం పై వైద్యాధికారులు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో గుండె ఆగిన వ్యక్తికి వెంటనే చేయవలసిన ప్రాణ రక్షణ చర్య అని తెలిపారు. సిపిఆర్ రక్తప్రసరణ పునరుద్ధరించడం జరుగుతుందని, మెదడుకు ఆక్సిజన్ సరఫరా పెరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు సిపిఆర్ చేయడం తెలుసుకోవాలని, సమయంలో బాధితులను కాపాడవచ్చని తెలిపారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థినికి అభినందన

అనంతరం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నీట్ పరీక్షలో 432 మార్కులు సాధించి నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించిన మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల/కళాశాల విద్యార్థిని సఫురా ఫాతిమాను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మీ రెడ్డి రాజేశ్వరి, ప్రాంతీయ స్థాయి సమన్వయకర్త డాక్టర్ రాజేందర్‌లతో కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రానికి చెందిన సఫురా ఫాతిమా మంచిర్యాల పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్య అభ్యసించి అత్యున్నత ప్రతిభ కనబరిచి వైద్య కళాశాలలో సీటు పొందడం అభినందనీయమని తెలిపారు. నాణ్యమైన విద్య అందించి మైనారిటీ విద్యార్థులను శక్తివంతం చేయడంలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శ్రీలత, ప్రత్యూష, కోటేశ్వరరావు, సుధాకర్ నాయక్, ప్రసాద్, ప్రోగ్రాం అధికారి శివ ప్రతాప్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, విజిలెన్స్ అధికారులు తాహెరుద్దీన్, అబ్దుల్ నజీర్, విద్యా సమన్వయకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే కట్టు కథలు

**బోథ్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

18 కోట్లతో బోథ్ ఎక్స్ రోడ్డు నుండి పట్టణం వరకు రోడ్డు, సెంట్రల్ లైటింగ్ 10 కోట్లతో మండల సుందరీకరణ నిధులు మంజూరు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చేయించలేదని కాంగ్రెస్ నాయకులు జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించారని దాని ఆధారంగానే శాసనసభ్యుడు నేనే మంజూరు చేయించాను అంటూ ప్రచారం చేస్తున్నారని. బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో పట్టణ ప్రజలను మభ్యపెట్టి లేనిది ఉన్నట్టుగా కట్టు కథలు చెప్పి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మండలంలోని ప్రధాన వీధుల్లో మరమ్మత్తులు సాయి నగర్ కాలనీకి ప్రత్యేక నిధులు ఇవ్వాలని. కాంగ్రెస్ నాయకులు ఇంచార్జ్ మంత్రికి ప్రతిపాదనలు అందించడం జరిగిందని తెలిపారు. అలాగే రెవెన్యూ డివిజన్, డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్, గ్రంథాలయం, తెచ్చే బాధ్యత తమ కాంగ్రెస్ నాయకులదే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, పిఎసిఎస్ డైరెక్టర్ చాట్ల ఉమేష్, షేక్ నాజర్ అహ్మద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మందమర్రి జీఎం కార్యాలయంలో యూనియన్ నాయకులు, అధికారులతో సమీక్ష సమావేశం

**మందమర్రి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్ఓటు జీఎం విజయ్ ప్రసాద్ అధ్యక్షతన సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్1 హరి పచౌరిచే మందమర్రి ఏరియా యూనియన్ నాయకులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్త పెన్షన్ స్కీం, ప్రావిడెంట్ ఫండ్, సీఎంపిఎఫ్ (భవిష్య నిధి), తదితర అంశాల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సీఎంపీఎఫ్ అధికారులు రివైజ్డ్ పి.పి.ఓ (పెన్షన్ పేమెంట్ ఆర్డర్) పత్రాలను సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఇన్చార్జి పర్సనల్ మేనేజర్ ఆసిఫ్, కే. గోవర్ధన్ రీజినల్ కమిషనర్-2, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, జీఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ, యూనియన్ నాయకులు లింగయ్య, అన్ని గనుల సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

## తాత్కాలిక లైసెన్స్ లేకుండా బాణాసంచా విక్రయాలు చేయొద్దు

**- ఆసిఫాబాద్ ఎస్‌హెచ్‌ఓ బాలాజీ వరప్రసాద్**

**ఆసిఫాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

దీపావళి సందర్భంగా ఆసిఫాబాద్ పట్టణంలో బాణాసంచా విక్రయించే వారు తప్పనిసరిగా తాత్కాలిక లైసెన్స్ పొందాలని సీఐ బాలాజీ వరప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా ఫైర్ ఆఫీస్ నుంచి ఎన్ఓసీ సర్టిఫికెట్ తీసుకోవాలని, దానితో పాటు స్థల అనుమతి, షాప్ సైట్ ప్లాన్‌తో స్థానిక పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలు పరిశీలించిన తర్వాతే అనుమతి లభిస్తుందని ఎస్‌హెచ్‌ఓ పేర్కొన్నారు.



## బీసీ నాయకులు సంగటితం కావాలి

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్**

**ఆసిఫాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

బీసీలు తమ హక్కులను సాధించుకోనే వరకు బీసీ నాయకులందరూ సంగటితం అవ్వాలని ఆ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నార్ రమేష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 42 బీసీ రిజర్వేషన్లు సాధించుకునేందుకు ప్రతి ఒక్క బీసీ బిడ్డ పోరాడాలని, రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బీసీ ఉద్యమానికి జిల్లా నుండి సంపూర్ణ మద్దతు తెలపాలన్నారు. సోమవారం సాయంత్రం 4 గంటలకి జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం భవనంలో నిర్వహించే బీసీ జేఏసీ ఏర్పాటు సమావేశానికి పెద్ద ఎత్తున హాజరు కావాలని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్, బీసీ ఆసిఫాబాద్ మండల రైతు అధ్యక్షులు బాల్దరపు మధుకర్, చాటరే కమలాకర్ పాల్గొన్నారు.



## పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తిగా గుండా మల్లేష్ నిలిచారు

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి**

**ఆసిఫాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తిగా గుండా మల్లేష్ ఉండిపోయారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో అమరజీవి గుండా మల్లేష్ 5వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ తన జీవిత కాలం ప్రజా ఉద్యమాలతోనే గడిచిందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, సింగరేణి కార్మికుల హక్కులకోసం జరిగిన ఉద్యమాలకు పెద్దన్న పాత్ర వహించారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో శ్రీకృష్ణ కమిటీకి తెలంగాణ రాష్ట్రంను ఎలాంటి షరతులు లేకుండా రాష్ట్రాన్ని ప్రకటించాలని డిమాండ్ చేసిన వ్యక్తి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పిడుగు శంకర్, కొదురుపాక మహేష్, వర్కొల్ రాకేష్, భావనే వికాస్, ధర్మీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు

**జైపూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి ప్రజలను మోసం చేసిందని సోమవారం బీఆర్ఎస్ నాయకులు ముదిగుంటలో బాకీ కార్డులను పంపిణీ చేశారు. ముదిగుంట గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు వదిలిపెట్టేదిలేదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులకు ఈ బాకీ కార్డును చూపించి నిలదీయాలని కోరారు. తమకు అందాల్సిన పథకాలను అమలుచేసిన తర్వాతే ఓట్లు అడగాలని, ప్రశ్నించాలని ప్రజలకు సూచించారు.



# కేయాన్‌తో విద్యాబోధన సులభతరం

## - మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ - కాగజ్‌నగర్‌లో కేయాన్ ద్వారా విద్యా బోధనపై శిక్షణ

**కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

కేయాన్ విద్యాబోధన ద్వారా విద్యార్థులకు విషయాలను సులభంగా అర్థమయ్యేలా బోధించేందుకు ఉపయోగపడుతుందని కాగజ్‌నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని జడ్పీఎస్ఎస్ పెట్రోల్‌పంప్ పాఠశాలలో కేయాన్ ద్యావరా విద్యా బోధనపై సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమముకు కోఆర్డినేటర్ గా జిల్లా సైన్స్ అధికారి కటుకం మధుకర్ వ్యవహరించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కాగజ్‌నగర్ డివిజన్‌లోని ఎన్నిక చేయబడిన



పాఠశాల గణిత, సైన్స్, సోషల్ టీచర్స్‌తో పాటు ప్రధానోపాధ్యాయులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో శిక్షణను క్వాలిటీ టెక్నాలజీ ఇన్నోవేషన్ ప్రతినిధి నర్సింగ్ దాస్ శిక్షణను ఇచ్చారు. భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ద్వారా అందించబడిన కేయాన్ ద్వారా విద్యా బోధన ఎలా చేయాలో వివరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్ మాట్లాడుతూ కేయాన్‌లో విద్యార్థులకు అవసరము 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు వివరణలు, ప్రయోగాలు, వర్క్ షీట్లు ఇన్బిల్ట్ గా ఉన్నాయని, వాటిని వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట రాజం, సునీత,నారాయణ సింగ్, కోడం రవీందర్, రాజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## స్త్రీల భద్రత కోసం షీ టీమ్ స్ఫూర్తిదాయక కృషి

**పెంచికల్‌పేట్, అక్టోబర్ 13,ప్రభాతవార్త**

మహిళల భద్రత, పరిరక్షణ, స్వీయరక్షణ కోసం అవగహన కల్పించేందుకు షీ టీమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని. షీ టీమ్ ఇంచార్జ్ ఏఎస్సై సునీత తెలిపారు. సోమవారం పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు విద్యార్థినిలకు షీ టీమ్ ఆధ్వర్యంలో అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్సై సునీత విద్యార్థినిలకు భద్రత చట్టాలు డయల్ 100, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, వేధింపులు, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై వివరించారు. విద్యార్థులు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ఉండాలని ఎవరైనా వేధింపులకు గురైతే కాగజ్ నగర్ షీ టీమ్ నెంబర్ 8712670565 కి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో షీ టీమ్ సభ్యులు రమాదేవి, శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి ఉపాధ్యాయులు గంగాభవాని, లక్షి ్మ, నాగరాణి, ఉజ్వల, షీలా, తదితరులు పాల్గొన్నారు.



## ఓటు చోరీ కరపత్రాలను విడుదల చేసిన మండల నాయకులు

**బజార్‌హత్నూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ ఆదేశానుసారంగా ఓటు చోరీ సంతకాల సేకరణ కరపత్రాలను విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ, భారత పౌరుల మైన మనమందరం ఓటర్ల జాబితాలో అవకతవకలను, ఓటు హక్కును తొలగించడాన్ని అంతం చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో లక్షలాది ఓటరు జాబితాలో సరియైన వివరాలు చాలా వరకు డాటా ఎంట్రీలు నకిలీలుగా కనిపిస్తున్నాయి. పేర్లు కూడా జాబితా నుండి తొలగిపోతున్నాయి. నిజమైన ఓటర్లను అణిచి వేయడానికి మోసపూరిత పద్ధతులు ఉపయోగిస్తున్నారని ఆయన వెల్లడించారు. ఆదిలాబాద్ గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి అర్హత గల పౌరుడు ఓటరు జాబితాలో తమ హక్కుగా స్థానం పొందాలని, ఇందువల్ల భారత ఎన్నికల సంఘం నుండి జవాబుదారీతనం, పారదర్శకత, తక్షణ దిద్దుబాటు చర్యలను డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఈ సంతకాల సేకరణ ప్రచారంలో కార్య కర్తలందరూ పనిచేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెల్కె పాండురంగ్, జెడ్పీటిసి అభ్యర్థి మేస్రం జంగు బాపు, నాయకులు ఇర్ల శివుడు, కీర్తి రమణ, సూర్యవంశి పాండు, బత్తిని కిషన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడి ప్రయత్నం ఖండన

**సారంగాపూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై దాడి ప్రయత్నం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటనను ఎస్సి, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ సభ్యులు తీవ్రంగా ఖండించారు. సోమవారం మండలంలో జరిగిన సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ, న్యాయవ్యవస్థ అత్యున్నత స్థానంలో ఉన్న దళిత న్యాయమూర్తి పైనే దాడి చేయడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. నిందితుడు కిషోర్ లాయర్‌పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గవాయి దళితుడైనందునే ఈ దాడి జరిగిందనే అనుమానం వ్యక్తం చేస్తూ, దేశంలో సాధారణ దళితుల పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో ఈ ఘటన ప్రతిబింబిస్తోందని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు అన్ని దళిత సంఘాలు ఏకమై నిరంతర పోరాటం కొనసాగించాలని ఎస్సి, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ సభ్యులు పిలుపునిచారు.



## ఘనంగా గుండా మల్లేష్ 5వ వర్ధంతి

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



పట్టణంలో సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో గుండా మల్లేష్ ఐదవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ గుండా మల్లేష్ ప్రజా ఉద్యమాలకు అంకితభావంతో పనిచేశారని, సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాడారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర హక్కుల కోసం ఆయన గళం విప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్, మిట్టపల్లి పౌలు, మద్దెల శంకర్, తోకల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

**రెబ్బెన, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

నల్ల నేలపై విప్లవ రాగాలు పలికించిన వ్యక్తి గుండా మల్లేష్ అని గోలేటి ఏఐటీయూసీ కార్యదర్శి తిరుపతి పేర్కొన్నారు. సోమవారం గోలేటిలోని కేఎల్ మహేంద్ర భవన్ భవన్‌లో సిపిఐ మండల కార్యదర్శి రాయల నరసయ్య, గోలేటి పట్టణ కార్యదర్శి మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కామ్రేడ్ గుండా మల్లేష్ 5వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుండా మల్లేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీ క్లీనర్ నుంచి ఎమ్మెల్యే వరకు ఏదిగానా ఆయన రాజకీయ అరంగేట్రం పోరాటంతోనే ప్రారంభమైందని గుర్తుచేశారు. లారీ ట్రాన్స్‌పోర్టులో క్లీనర్ కమ్ డ్రైవర్‌గా పనిచేసే సమయంలోనే వేతనాల విషయంలో జరిగిన ఉద్యమానికి నాయకత్వం వహించారని, బెల్లంపల్లి నియోజకవర్గ తొలి ఎమ్మెల్యేగా చరిత్రలో నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బి జగ్గయ్య, గోలేటి బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిలు శేషశైనా రావు, కే కిరణ్ బాబు, గోలేటి బ్రాంచ్ కాంటాక్ట్ కార్మిక కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులు అవినీతికి తావు లేకుండా విధులు నిర్వర్తించాలి

### - శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్

**నస్పూర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

సింగరేణి ఉద్యోగులు అవినీతికి తావు లేకుండా తమ విధులను నిర్వర్తించాలి శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. సోమవారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీఎం మునిగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు నిజాయితీగా, అవినీతికి తావు లేకుండా తమ విధులను నిర్వర్తించాలని, సంస్థలో పారదర్శకత, బాధ్యత తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం ఎన్. సత్యనారాయణ, ఏజీఎం (ఫైనాన్స్) బీభత్స, ఆర్.కె 5,6 గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, డీజీఎంలు ఎస్. అనిల్ కుమార్, ఆనంద్ కుమార్, మల్లయ్య, ఏరియా సర్వే అధికారి నర్సింగరావు, మేనేజర్లు తిరుపతి, వెంకట్రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, ఎస్టేట్స్ అధికారి మహేష్, సీనియర్ పీవోలు పి. కాంతారావు, మురళి, జీఎం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహిళలో ఋతుక్రమంపై అవగాహన

**పెంచికల్‌పేట్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

రుతుక్రమం అనేది మహిళల శరీరంలో ప్రతి నెల జరిగే జీవక్రియ అని రుతుక్రమం అవగాహన వేత్త నిరంజనా పరమేశ్వర్ అన్నారు. సోమవారం పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందూ టవర్, పింకీస్ ఫౌండేషన్ నారి సమ్మాన్ ప్రాజెక్టు జిల్లా సహాయక అధికారి ఆధ్వర్యంలో విద్యార్థినిలకు నెలసరి రుతుక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అవగహన వేత్త నిరంజనా పరమేశ్వరన్ మాట్లాడుతూ నెలసరి రుతుక్రమం అనేది సహజ శరీర ప్రక్రియ అని ఆరోగ్యకరమైన ప్రజనన వ్యవస్థకు సంకేతమని అన్నారు.రుతుక్రమం సమయంలో మహిళలు పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు యాదగిరి ఉపాధ్యాయులు గంగాభవాని, లక్షి ్మ, నాగరాణి, భాగ్యశ్రీ, ఉజ్వల, షీలా పాల్గొన్నారు.

## ఓటు వేసిన వెయ్యకున్న ఆపదలో ఉన్న ప్రజలకి అండగా ఉంటాం

### - మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

**కాగజ్‌నగర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసినా వెయ్యకున్న ఆపదలో ఉన్నామంటూ ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు అండగా నిలుస్తామని మాజీ జిల్లా జడ్పి చైర్మన్ కోనేరు కృష్ణారావు భరోసా ఇచ్చారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నివాసానికి వచ్చిన చింతలమాలపల్లి మండలం లంబాడి హేటి గ్రామానికి చెందిన బిజెపి నాయకులకు బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో బిజెపి మాజీ ఉపసర్పంచ్ రవి,ధనరాజ్, జటోత్ దేవాజి, అజ్మీర శంకర్,తిరుపతి, జరుపుల శంకర్,వసంత్, సకరం, బీములు,విలాస్, కుమార్, బాలు, అజ్మీర ప్రవీణ్ కుమార్ ,గోపి నాయక్,బుందాలు బాలు,ప్రకాష్ తదితరులు ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

